# RAF SECTOR
## NEWS CLIP
## 29/10/18

TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING

**Nai Dunia (Mandala,MP.)**

# फ्लैग मार्च से दिया शांति का संदेश

मंडला। नईदुनिया प्रतिनिधि

आगामी विधानसभा चुनाव को शांति पूर्ण ढंग से कराने के लिए पुलिस एवं रेपिड एक्सनफोर्स के जवानों द्वारा लगातार चौकसी बरती जा रही है। शनिवार की शाम को पुलिस और रेपिड एक्सनफोर्स के अधिकारियों, जवानों ने शहर के प्रमुख मार्गों में फ्लेग मार्च किया। इस फ्लेग मार्च के माध्यम से यह संदेश दिया गया कि सभी मतदाता अपने मतदान के अधिकार का निर्भय होकर प्रयोग करें वे किसी के भय या बहकावे में न आएं।





मंडला। फ्लैग मार्च में शामिल पुलिस एवं रेपिड एक्शन फोर्स के जवान।

## पंजीकृत आवेदनों फारवर्ड होंगे 30 तक

मंडला। बालिका शिक्षा प्रोत्साहन योजना अंतर्गत वर्ष 2017-18 में स्कूलों के पात्र हितग्राही बालिकाओं के पंजीकृत आवेदनों को 30 अक्टूबर तक

**Peoples Samachar (Bhopal, MP)**

# ओरिएंटल में तीन दिवसीय टेक फेस्ट का समापन




भोपाल। ओरिएंटल इंस्टीट्यूट ऑफ साइंस एंड टेक्नोलॉजी भोपाल में आयोजित तीन दिवसीय मोहत्सव टेक एक्मे 2018 का समापन शनिवार को हुआ। तीन दिवसीय कार्यक्रम का मुख्य आकर्षण टेक जोन के अंतर्गत टेक्निकल एक्जबिशन सीआरपीएफ के आर्म्स आंड अम्मूनाशन, रैपिड एक्शन फोर्स एवं क्रिस्स रहे। इस मौके पर फैशन शो जैसे अन्य प्रतियोगिताओ में लगभग 2000 प्रतिभागियों ने अपनी कला का प्रदर्शन किया। टेक फेस्ट के दूसरे दिन मनमोहक गीत और रॉक बेंड ने सब का मन मोह लिया। टेक फेस्ट के समापन में रोबोटिक्स और एयरो मॉडलिंग शो को दर्शाया गया और दिन के अंत में समान समरोह में विभिन्न वर्गो में जीते गए प्रतिभागियों को समानित किया गया। टेक फेस्ट समापन समरोह के मुख्य अतिथि के रूप में सोभान चौधरी डॉ सीएस वर्मा, एसएम हबीब असगर, फाउंडर चेयरमैन ओरिएंटल ग्रुप एवं चांसलर ओरिएंटल यूनिवर्सिटी इंदौर डॉ केएल ठकराल, चेयरमैन ओरिएंटल ग्रुप प्रवीण ठकराल एसीईओ आरके सहानी, डायरेक्टर और फैकल्टी मेंबर मौजूद रहे।

**Andhra Jyothi (Adilabad, TS)**

# ప్రజలకు భద్రత కల్పించేందుకు బలగాల తోడ్పాటు

- డీఎస్పీ నర్సింహారెడ్డి
- జిల్లా కేంద్రంలో కవాతు నిర్వహించిన కేంద్ర సాయుధ బలగాలు



జిల్లా కేంద్రంలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

**ఆదిలాబాద్‌టౌన్, అక్టోబరు27:** జిల్లా ప్రజలకు మరింత భద్రత కల్పించడానికి కేంద్ర బలగాల తోడ్పాటు ఉంటుందని ఆదిలాబాద్ డీఎస్పీ కె.నర్సింహారెడ్డి తెలిపారు. రానున్న ఎన్నికల్లో భాగంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా కేంద్రానికి వచ్చిన కేంద్ర బలగాలు శనివారం టూ టౌన్ పరిధిలో ర్యాలీ నిర్వహించారు. రెండో పోలీసుస్టేషన్ పరిధిలోని మహాలక్ష్మివాడలో ర్యాలీని డీఎస్పీ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర సాయుధ బలగాలు జై జవాన్‌నగర్, భాగ్యనగర్, తాటిగూడ, ఇందిరానగర్, మార్కెట్‌యార్డ్ గుండా ఖుర్షీద్ నగర్ వెళ్లి స్థానిక పోలీసు శిక్షణ కేంద్రం వద్ద ముగించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవడానికి జిల్లాలో ప్రశాంత వాతావరణం కల్పించడానికి కేంద్ర బలగాలు జిల్లాకు చేరుకున్నాయని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా ఎస్పీ విష్ణు ఎస్.వారియర్ ఆదేశాల మేరకు డివిజన్‌లోని అన్ని పోలీసు స్టేషన్ పరిధిల్లో కేంద్ర బలగాల ర్యాలీ నిర్వహించి జిల్లా ప్రజలకు భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ప్రతి గ్రామాల్లో పోలీసు అధికారులు సందర్శించి ఏదైనా సమస్యలున్నా ముందస్తుగా పరిష్కరించి ప్రశాంత వాతావరణం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్‌ఏఎఫ్ కమాండెంట్ ఎన్‌వీరెడ్డి, ఇన్‌స్పెక్టర్లు సంతోష్ కుమార్‌సింగ్, మురళీధర్‌దాస్, మహిళ ఇన్‌స్పెక్టర్ ఆర్.రామ్ బాయి, రెండవ పట్టణ సీఐ కె.నాగరాజు, గ్రామీణ సీఐ ఎ.ప్రదీప్‌కుమార్, ట్రాఫిక్ సీఐ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## Namaste Telangana (TS)



ఇచ్చోడలో మాట్లాడుతున్న డీఎస్పీ

ఇచ్చోడ : ఎన్నికలు ప్రశాంతగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలని ఉట్నూర్ డీఎస్పీ వెంకటేశ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం కేంద్ర బలగాల ఆధ్వర్యంలో పోలీసు కవాతును చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైన మద్యం, డబ్బు, ఇతర వస్తువులు సరఫరా చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికలు అయ్యే వరకూ పార్టీల నాయకులు సమన్వయం పాటించాలన్నారు. సమస్యలుంటే స్థానిక పోలీసుల దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఇచ్చోడ ఎస్సై సతీశ్‌తోపాటు గుడిహత్నూర్, సిరికొండ, నేరడిగొండ ఎస్సైలు పాల్గొన్నారు.

Namaste Telangana (TS)

# నేరడిగొండలో పోలీసుల కవాతు



నేరడిగొండలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

**నేరడిగొండ :** మండల కేంద్రంలో పోలీసులు ఆదివారం కవాతు నిర్వహించారు. ఉట్నూర్ డీఎస్పీ వెంకటేశ్, సీఐ సతీశ్‌కుమార్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక బలగాలు మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డు వెంబడి కవాతు చేశారు. ప్రజలు ఎటువంటి పుకార్లను నమ్మవద్దని పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణ కోసం సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఇందులో నేరడిగొండ ఎస్సై హరిశేఖర్, ప్రత్యేక బలగాలు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.



గుడిహత్నూర్‌లో...

**గుడిహత్నూర్ :** ప్రజల్లో భరోసా కల్పించి రానున్న శాసన సభ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజల్లో చైతన్యం కల్పించాలని ఉట్నూర్ డీఎస్పీ వెంకటేశ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం కేంద్ర సాయుధ బలగాలు నిర్వహించిన కవాతులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎవరైనా మద్యం,డబ్బు, ఇతర వస్తువులు సరఫరా చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందించాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని, అయ్యే వరకు అందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రామూగౌడ్,పోలీసులు పాల్గొన్నారు.

Sakshi (TS)

# శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు

- డీఎస్పీ కె.నర్సింహారెడ్డి
- కేంద్ర బలగాలతో కవాతు

ఆదిలాబాద్‌టౌన్: ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు శాఖ చర్యలు తీసుకుంటుందని డీఎస్పీ కె.నర్సింహారెడ్డి తెలిపారు. మావల పోలీసు స్టేషన్ పరిధిలోని దస్నాపూర్, టీచర్స్‌కాలనీ, పిట్టల్‌వాడ, సుభాష్‌నగర్, రాంనగర్, హ్యూహౌజింగ్ బోర్డు కాలనీలతో పాటు ఒకటవ పట్టణ పరిధిలోని శాంతినగర్, కుమ్మర్‌వాడ, రవీంద్రనగర్‌తో పాటు పలు కాలనీల్లో ఆర్‌పీఎఫ్ బలగాలతో పాటు కేంద్ర సాయుధ బలగాలు, కమాండోలు, పట్టణ పోలీసులు 200 మందితో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. డీఎస్పీతో పాటు పట్టణ సీఐ వి.సురేష్ ప్రజలతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రానున్న ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి భద్రత పరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా అనుమానితులపై నిఘా ఉంచినట్లు పేర్కొన్నారు. గతంలో ఎన్నికల సమయంలో అలజడి సృష్టించిన వారిని బైండోవర్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలో ఇప్పటి వరకు 460 మందిని తహసీల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు వెల్లడించారు. వ్యక్తిగతంగా ఉన్న లైసెన్స్ ఆయుధాలను యజమానుల నుంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెండవ పట్టణ సీఐ కె.నాగరాజు, గ్రామీణ సీఐ ఎ.ప్రదీప్‌కుమార్, ఆర్‌పీఎఫ్ భద్రత అధికారులు సంతోష్‌కుమార్ సింగ్, మురళీదర్‌దాస్, మహిళ ఇన్‌స్పెక్టర్ ఆర్.రామ్‌బాయి, ట్రాఫిక్ సీఐ జవ్వాజి సురేష్, ఎస్సైలు షేక్ ముజాహిద్, ప్రభాకర్, ఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నారు.



బలగాలతో కవాతు నిర్వహిస్తున్న డీఎస్పీ

**Enadu (TS)**



పిట్టల్‌వాడలో సాయుధ పోలీసుల కవాతు

# వాడవాడలా సాయుధ పోలీసుల కవాతు

**ఎదులాపురం, న్యూస్‌టుడే:** ఎన్నికల బందోబస్తు కోసం జిల్లాకు చేరుకున్న కేంద్ర సాయుధ బలగాలు పట్టణంలోని వాడవాడలా కవాతు నిర్వహిస్తున్నారు. ఓటర్లలో భద్రత భావం కల్పించటానికే కవాతు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ విష్ణు వారియర్ పేర్కొన్నారు. ఆదివారం మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని దస్నాపూర్, టీచర్స్ కాలనీ, పిట్టల్‌వాడ, సుభాష్‌నగర్, రాంనగర్, న్యూహౌసింగ్ బోర్డు, ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్, కుమ్మర్‌వాడ, రవీంద్రనగర్ కాలనీలతో పాటు పలు కాలనీల్లో నిర్వహించారు. పలు చోట్ల పట్టణ డీఎస్పీ కే.నర్సింహారెడ్డి, సీఐ సురేష్ మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించటానికి గట్టి భద్రత ఏర్పాటు చేసినట్లు పేర్కొంటూ ప్రజలకు భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. భద్రత కట్టుదిట్టంలో భాగంగా ఇప్పటి వరకు 460 మంది అనుమానితులను బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రెండో పట్టణ సీఐ కే.నాగరాజు, గ్రామీణ సీఐ ఏ.ప్రదీప్‌కుమార్, ఆర్ఏఎఫ్ భద్రత అధికారులు సంతోష్‌కుమార్‌సింగ్, మురళీధర్‌దాస్, ఆర్.రాంబాయి, తదితరులు పాల్గొన్నారు.

Samaja (Odisha)

# ସୁନ୍ଦରଗଡ଼ରେ ରେପିଡ ଫୋର୍ସର ଫ୍ଲାଗମାର୍ଚ୍ଚ, ସଚେତନ କରାଇ ଶାନ୍ତିର ବାର୍ତ୍ତା ଦେଲେ





ସୁନ୍ଦରଗଡ଼,୨୮।୧୦(ଅଫିସ): ଝାଡ଼ଖଣ୍ଡର ଜମସେଦପୁରଠାରେ ଅବସ୍ଥାପିତ ରେପିଡ୍ ଏକ୍ସନ ଫୋର୍ସ (ରାପ)ର ଏକ କମ୍ପାନୀ କମାଣ୍ଡେଣ୍ଟ ରଞ୍ଜିତ କୁମାରଙ୍କ ନେତୃତ୍ୱରେ ସୁନ୍ଦରଗଡ଼ ପହଞ୍ଚି ପୁଲିସ ଜିଲାର ବିଭିନ୍ନ ଥାନା ଅଞ୍ଚଳର ସମ୍ବେଦନଶୀଳ ଅଞ୍ଚଳରେ ଫ୍ଲାଗମାର୍ଚ୍ଚ କରିଥିବାର ଜଣାପଡ଼ିଛି । ଫ୍ଲାଗମାର୍ଚ୍ଚ ସମୟରେ ହଠାତ ଦଙ୍ଗା ସୃଷ୍ଟି ହେଲେ ଅଞ୍ଚଳବାସୀଙ୍କୁ କିପରି ସଚେତନ ହେବାକୁ ପଡ଼ିବ ଯେପରିକି ଏଥିରେ ଅଧିକ ଲୋକ କ୍ଷତିଗ୍ରସ୍ତ ନ ହୁଅନ୍ତି ଓ ଅଞ୍ଚଳରେ କିପରି ଶାନ୍ତିର ସୌହାର୍ଦ୍ଦ୍ୟପୂର୍ଣ୍ଣ ବାତାବରଣ ଫେରି ଆସିବ ସେ ସଂପର୍କରେ ସଚେତନ କରାଇ ଶାନ୍ତିର ବାର୍ତ୍ତା ଦେଇଥିଲେ । ରାପର ଏହି ଫ୍ଲାଗ ମାର୍ଚ୍ଚରେ ଟାଉନ ପୁଲିସ ସହାୟତା କରିଥିଲା । ଏହି ଫ୍ଲାଗମାର୍ଚ୍ଚରେ ଇନ୍ସପେକ୍ଟର ବିନୋଦ କୁମାରଙ୍କ ନେତୃତ୍ୱରେ ହୋଇଥିବାର ଜଣାପଡ଼ିଛି ।

## Photos of Deployment/  Fam-ex of RAF










**सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।**